


బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

జూన్: 10 మంగళవారం సంపుటి: 29 సంచిక: 131

# యోగ అవగాహన ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, అధికారులు



అగ్నిన్యూస్,ఒంగోలు(జూన్9): సి యం నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన యోగ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం ఒంగోలు పట్టణం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మినీ స్టేడియం వరకు చేపట్టిన యోగ అవగాహన ర్యాలీ కార్యక్రమం నందు స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ తమిమీ అన్సారియా, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణతో కలిసి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఓబులేష్,నగర కమిషనర్ వెంకటేశ్వరావు, జిల్లాలోని వివిధ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చినాబ్ రైల్వే వంతెన నిర్మాణంలో కీలకంగా ఒంగోలు కు చెందిన మహిళా ఇంజనీర్



అగ్నిన్యూస్,ఒంగోలు(జూన్ 9): ఇండియన్ ఇంజనీరింగ్ వండర్ చినాబ్ రైల్వే వంతెన వెనుక కీలకంగా పని చేసిన మన ఒంగోలు కు చెందిన మహిళా ఇంజనీర్ ఉన్నారు.ఈ వంతెన డిజైనింగ్‌లో ఐ ఐ ఎస్ సి ప్రొఫెసర్ మాధవీ లత కీలక పాత్ర పోషించారు. ఆమె బృందం 17 ఏండ్ల శ్రమతో భారత్ వంద ఏళ్ల కల సాకారం అయింది. ప్రభుత్వాలు ఎన్ని మారిన 17 ఏళ్లుగా మాధవి పర్యవేక్షణలోనే నిర్మాణం తుది దశకు చేరుకున్న ఈ ప్రతిష్టాత్మక చినాబ్ రైల్వే వంతెన ప్రాజెక్ట్ ఎట్టకేలకు ప్రధాని చేతుల మీదుగా ప్రారంభమైంది. గాలి మాధవీలత ది ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణ శివారు లోని ఏడుగుండ్లపాడు గ్రామం. సాధారణ రైతు కుటుంబానికి చెందిన వీరి తల్లిదండ్రులు అన్నపూర్ణమ్మ , వెంకారెడ్డిలు. వీరి భర్త హరిప్రసాద్ రెడ్డి బాపట్ల జిల్లా మోదుకూరు వాస్తవ్యులు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే ప్రాజెక్టులో వీరు నిర్విరామంగా 17 ఏళ్లుగా కన్సల్టెంట్‌గా పనిచేశారు.ఈ వంతెన ఈఫిల్ టవర్ కంటే ఎత్తుగా ఉండటం విశేషం.కీలకమైన జమ్మూ-శ్రీనగర్ ప్రాంతాలను కలిపే ఈ వంతెన నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఇంజినీర్ల ప్రతిభ కూడా కీలకం! ఈ ఇంజినీర్ల బృందంలో మాధవీలత ది కీలక పాత్ర. మాధవి లత చిన్నప్పటి నుంచి చదువులో రాణించారు.. వరంగల్ ఎన్ ఐ టి లో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన మాధవి కాలేజీలో ప్రొఫెసర్ల ప్రోత్సాహంతో రీసెర్చ్ (పరిశోధన)వైపు అడుగులు వేశారు.అలా రీసెర్చ్ వైపుగా ప్రయాణంలో ఐఐటీ-మద్రాస్ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేశారు..పీహెచ్‌డీ తర్వాత ఏడాది 2లో

# జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ అరెస్ట్



అగ్నిన్యూస్,అమరావతి(జూన్9): తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ పై కేసు రిజిస్టర్ అయ్యింది. వెంటనే ప్రత్యేక పోలీస్ బృందాలు హైదరాబాద్‌కు చేరుకుని సోమవారంఉదయం ఆయన నివాసంలోనే కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో కొమ్మినేనిని అరెస్ట్ చేసిన పోలీసులు విజయవాడకు తరలిస్తున్నారు. అమరావతి మహిళలనుకించపరిచిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావు, జర్నలిస్టు కృష్ణం రాజుపై కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల క్రితం సాక్షి ఛానెల్‌లో జరిగిన డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణం రాజు.. అమరావతి దేవతల రాజధాని కాదు వేశ్యల రాజధాని అంటూ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపాయి.మహిళా సంఘాలతో పాటు అన్ని రాజకీయ పక్షాలు,వివిధ పార్టీలకు చెందిన నేతలు ఈ వ్యాఖ్యలను ఖండించారు.మహిళలను కించపరిచిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మహిళా సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడంతో పాటు ర్యాలీలు నిర్వహించారు. పలు పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు చేశారు. దీంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా రాజధాని అమరావతిలోని మహిళలు ఈ వ్యాఖ్యలు చేసిన రోజే పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు.వెంటనే కొమ్మినేని శ్రీనివాస్, జర్నలిస్ట్ కృష్ణంరాజు ఇరువురిని అరెస్ట్ చేయాలంటూ తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జర్నలిస్ట్ కృష్ణం రాజు చేసిన వ్యాఖ్యలను సమర్థించే విధంగా కొమ్మినేని మాట్లాడారని రాజధాని మహిళలు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీన్ని పరిశీలించిన పోలీసులు సాక్షి ఛానల్‌లో వచ్చిన డిబేట్‌ను కూడా పరిశీలించారు. అనంతరం కేసును నమోదు చేశారు.ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంతో పాటు ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. అన్నీ కూడా నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడంతో వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిన్న (ఆదివారం) సాయంత్రం తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఈ కేసు రిజిస్టర్ అయ్యింది. వెంటనే ప్రత్యేక పోలీస్ బృందాలు హైదరాబాద్‌కు చేరుకుని సోమవారం ఉదయం ఆయన నివాసంలోనే కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆపై హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లనున్నారు అనంతరం గుంటూరు కోర్టు లేదా, మంగళగిరి కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది. ఇక రాష్ట్ర వ్యాప్తంగా కూడా అనేక మంది మహిళా సంఘాలు, వివిధ రాజకీపక్షాలకు అనుబంధంగా ఉన్న మహిళా సంఘాలు, రాజకీయ పక్షాల నేతలు పెద్ద ఎత్తున ఈ వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అమరావతి మహిళపై వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth

10 మంగళవారం , జూన్ 2025

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

మొదటి పేజి తరువాయి ...

అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్9):రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో 24 ఏళ్ళ తర్వాత అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బండలాగుడు పోటీలను ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు,గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యడవల్లి గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించటం, భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవటం,ఈ కార్యక్రమంలో తాను పాలు పంచుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భవనం పుల్లారెడ్డి,  భవనం శ్రీధర్ రెడ్డి, లక్ష్మి నారాయణ,యన్నం చిన్న వెంకటేశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి, మైలగాని సుబ్బయ్య, మొర్రి వెంకటేశ్వర్లు, కంబాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## చినాబ్ రైల్వే వంతెన నిర్మాణంలో కీలకంగా ఒంగోలు కు చెందిన మహిళా ఇంజనీర్

మొదటి పేజి తరువాయి ...

పాటూ ఐఐటీ–గౌహతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించారు. అనంతరం 2003లో బెంగళూరులోని ఐ ఐ ఎస్ సి లో జియోటెక్నికల్ ఇంజినీరింగ్ప్రొఫెసర్‌గా రెండేళ్ల పాటూ పనిచేశారు. అక్కడి నుంచి చినాబ్ రైల్వే బ్రిడ్జి ప్రాజెక్ట్‌లో చేరారు. మాధవి గత 17 ఏళ్లుగా ఈ చినాబ్ ప్రాజెక్ట్‌కు కన్సల్టెంట్‌గా విధుల్లో ఉన్నారు..రాక్ మెకానిక్స్‌పై మంచి పట్టు ఉండడంతో చినాబ్ రైల్వే బ్రిడ్జి ప్రాజెక్టులో అక్కడి శిలలు, వాటి బరువు, గట్టిదనంపై ఆమె పరిశోధనలు కీలకంగా ఉపయోగపడ్డాయి.మొత్తానికి దేశానికి ఓ ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్ట్ అందించడం వెనుక మన తెలుగు మహిళ కీలకంగా పనిచేయడం సాటి తెలుగు వారిగా మనందరికీ గర్వకారణం ఓ మహిళా ఇంజనీర్ గా భవిష్యత్ లో వీరు మరిన్ని విజయాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.




# యోగాతో ఆరోగ్యకరమైన జీవితం సాధ్యం




అగ్నిన్యూస్,తర్లుపాడు(జూన్9):  మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామంలో ఎంపీడీఓ బుర్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. తర్లుపాడు బస్టాండ్ సెంటర్ లో యోగాంధ్ర పై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కె కె కిషోర్ కుమార్ మాట్లాడుతూ దైనందిన జీవితం లో ప్రతి ఒక్కరు యోగ సాధన చేస్తే ఆరోగ్య కరమైన జీవితం సాధ్యమవుతుందని, యోగ అనేది శరీర, మనస్సు, ఆత్మను కలపడానికి ఒక ఆధ్యాత్మిక సాధన అని, ఇది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సును ప్రోత్సహిస్తుందనీ అన్నారు. యోగ ద్వారా శరీరానికి వ్యాయామం, మనసుకు శాంతి లభిస్తుంది అని శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. మనస్సు ప్రశాంతంగా ఉండడం తో పాటు ఏకాగ్రత పెరుగుతుందనీ ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయన్నారు. శ్వాసకోశ, ప్రసరణ వ్యవస్థలు మెరుగుపడతాయని తెలిపారు. నిద్ర బాగా వస్తుందనీ,శరీరానికి అవగాహన పెరుగుతుంది అని పేర్కొన్నారు .జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజలందరిని భాగస్వాములను చేసేందుకు పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయ సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వర రెడ్డి, ఎపియం రమేష్, తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ లక్ష్మిరెడ్డి,వి ఆర్ ఓ శివకాశీ,యన్ ఆర్ జి ఎస్ టీఏ లు మహేష్, కాశీ, శివారెడ్డి,వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ముగిసిన చిన్నారుల సమ్మర్ క్యాంప్



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్9):మార్కాపురం పట్టణంలోని స్థానిక అమ్మవారిశాలనందు మే 25 వ తేదిన శ్రావణి హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఆర్థిక సహకారంతో యోగ గురుదేవులు వెంకటేశ్వర్లు చే ప్రారంభమైన వేసవి సెలవుల జీవిత పాఠాలు  ఆదివారం సాయంత్రంతో ముగిసాయి. ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, ప్రముఖ కవి అన్నపరెడ్డి వీరారెడ్డి, డి ఆర్ యు సి సి మెంబర్ ఆర్కేజే నరసింహ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. వేసవి సెలవులలో చిన్నారులకు యోగ, సంస్కారం, విద్యను ఎలా అభ్యసించాలి, సమాజంపై ఎలా అవగాహన కలిగి ఉండాలి, నడక నడత ఎలా నేర్చుకోవాలి అనే అంశాలపై సుమారు 15 రోజులపాటు చిన్నారులకు వెంకటేశ్వర్లు గురూజీ సంబోధించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులకు మంచి కార్యక్రమం నిర్వహించారని, ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని వెంకటేశ్వర్లు గురూజీ ని కోరారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల నడవడికను గమనించాలని, కేవలం చదువు పైనే కాకుండా వారిని అర్థం చేసుకొని అర్థమయ్యే విధంగా విద్యార్థులకు వివరించాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం చిన్నారులకు చిరు బహుమతిగా అన్నపురెడ్డి వీరారెడ్డి విద్యార్థులకు భగవద్గీతను బహుమతులుగా అందించారు. అదేవిధంగా ముఖ్య అతిథులను గురూజీ దుశ్యాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ప్రతిభ అవార్డు అందుకున్న హాసిని



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్9): మండలంలోని చైతన్య హై స్కూల్ కు చెందిన విద్యార్థిని చేకూరి నాగ సాయి వెంకట హాసిని ప్రతిభా పురస్కారం అందుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పురస్కారాలలో భాగంగా తమ పాఠశాలలు చెందిన విద్యార్థిని హాసిని 582 మార్కులతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకొనడం అభినందనీయం అంటూ పాఠశాల కరస్పాండెంట్ తాంబూర లక్ష్మీశ్వరి తెలియజేశారు. సోమవారం ఒంగోలులో జరిగిన ప్రతిభా పురస్కారాలలో భాగంగా తమ పాఠశాల విద్యార్థిని హాసిని జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అవార్డు పొందడం హర్షినీయమన్నారు.ఈ సందర్భంగా అవార్డు పొందిన హాసిని ని అభినందించారు.

## యోగాంధ్ర పై అవగాహన ర్యాలీ




అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్9): సోమవారం పట్టణంలో యోగాంధ్ర పై నిర్వహించిన అవగాహన ర్యాలీని సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ సోమవారం ప్రారంభించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి కోర్టు సెంటర్ వరకు ఇంచార్జ్ ఎంపీడీవో భాగ్యవతి నేతృత్వంలో ర్యాలీ నిర్వహించారు. కోర్టు సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి నినాదాలు చేశారు. మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వెంటనే అమలు చేయాలి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్9): రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వెంటనే అమలు చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ రైతులకు, భూమిలేని కౌలురైతులకు తక్షణమే అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడిసాయం అందించాలన్నారు. 90 శాతం సబ్సిడీతో నాణ్యత కలిగిన అన్నిరకాల పంటల విత్తనాలు అందించాలన్నారు. ప్రతి ఏడాది పెరుగుతున్న సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి రూ. 5లక్షల వరకు పంట రుణాలు అందించా లన్నారు. గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రూ. 2 లక్షల వరకు ఎటువంటి హామీ లేని పంట రుణాలు కౌలు రైతులకు ఇవ్వాలన్నారు. కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం సమగ్రమైన నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలన్నారు. దశాబ్దాలుగా వినియోగంలో ఉన్న ప్రాజెక్టులు, రిజర్వాయర్లు. ప్రధాన కాలువలు, పంటకాల్వల మరమ్మతులకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి పనులు చేపట్టాలన్నారు. వరి తదితర పంటలకు ప్రక్క రాష్ట్రాలవలే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా క్వింటాకు రూ. 500 బోనస్ చెల్లించాలన్నారు. సామాయల్ దిగుమతి సుంకాన్ని తగ్గించడాన్ని కేంద్ర ప్రభుత్వం పునః సమీక్షించాలి. ఫ్రూట్ జ్యూస్ పై కేంద్ర ప్రభుత్వం విధించిన 40శాతం జి.యస్.టి.ని. రద్దు చేయాలన్నారు.ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సహాయ కార్యదర్శి నక్కా తిరుపతయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతులమీదుగా ప్రతిభ అవార్డు అందుకున్న పొదిలి శ్రీ వివేకానంద విద్యార్థిని షేక్ రబ్బానీ ముస్కాన్



అగ్నిన్యూస్,పొదిలి(జూన్9): రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిభ అవార్డ్ ను సోమవారం పొదిలి శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థిని పొదిలి మసీదు తోటకి చెందిన షేక్ రబ్బానీ ముస్కాన్ కలెక్టర్ తమీమ్ అన్సారియ చేతుల మీదుగా అందుకున్నారు. ఇంటర్ ఎంపీసీ గ్రూప్ లో 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4 వ ర్యాంక్ సాధించి, ఈ అవార్డ్ కు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా ఒంగోలు లో జరిగిన ప్రతిభ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో అవార్డ్ అందుకున్నారు. వారితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ మేడా కుమార్,ప్రకాశం జిల్లా ఇంటర్ బోర్డ్ అధికారి ఆంజనేయులు కూడా పాల్గొన్నారు.ఈసందర్భంగా తల్లిదండ్రులు రషీద్, పర్వీన్ బాబీ,కళాశాల యాజమాన్యం,సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ సెంటర్ విజయ భేరి







అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్9): యర్రగొండపాలెం ప్రాంతంలో విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ నిర్వహించిన ఉచిత ఎంసెట్ కోచింగ్ సెంటర్ నందు ప్రారంభ సంవత్సరం లోనే అత్యున్నత ఫలితాలను సాధించింది. 45 రోజులలో కోచింగ్ వేర్పాటు చేసి 60 మంది తో ప్రారంభించారు. ప్రతి ఒక్కరి యెడల శ్రద్ధ తీసుకొని నిరుపేద విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దినందుకు దూర ప్రాంతాల కు వెళ్ళి కోచింగ్ తీసుకోలేని మాకు ఎటువంటి ఫీజులు లేకుండా ఉచితంగా ఈ కోచింగ్ నడిపారని విద్యార్థులు విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ వారికి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపినారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థుల ను విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ ఎస్. విజయ్ కుమార్ అభినందించారు.

## బొడ్డుచెర్ల వారి వివహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అన్నా తనయుడు



అగ్ని న్యూస్,గిద్దలూరు (జూన్ 9): మండలంలోని కె.యస్.పల్లె గ్రామంలో బొడ్డుచెర్ల ఉమామహేశ్వరరావు, సావిత్రి ల కుమారుని వివాహ మహోత్సవానికి గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాం బాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య హాజరు అయి నూతన వధూవరులు మంజునాద్,శైలజలను ఆశీర్వదించారు.

## ఆర్డిటి సంస్థ కార్యకలాపాలను కొనసాగించాలి - సిపిఎం




అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్9):చెంచు గిరిజనులకు విశిష్టమైన సేవలను అందిస్తున్న ఆర్డిటి సంస్థ కార్యకలాపాలను కొనసాగించాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య డిమాండ్ చేశారు. గిరిజనులకు బహు విధాలుగా సేవా కార్యక్రమాలు అందజేస్తున్న ఆర్ డి టి సంస్థ కార్యకలాపాలను కొనసాగించాలని, సంస్థను వెంటనే కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని కోరుతూ సోమవారం చెంచు గిరిజనులతో కలిపి మార్కాపురం మండల తహసిల్దార్ పి చిరంజీవికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. చెంచు గిరిజనుల ఆందోళనకు మద్దతు తెలిపిన దగ్గుపాటి సోమయ్య ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. వారు మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలలో గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న అడవి బిడ్డలకు, చెంచు గిరిజనులకు అనేక విధాలుగా నివాస గృహాలు నిర్మించడం, వైద్య సౌకర్యాలు, విద్యా సౌకర్యాలు, వసతి సౌకర్యాలు కల్పించడం, బాలింతలకు, చిన్న పిల్లలకు, వృద్ధులకు పౌష్టికాహారం అందించడం, విద్యాబుద్ధులు నేర్పించడం, చెంచు గిరిజన తండాలలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయడం మొదలగు అనేక విధాలుగా ఆర్డిటి సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తుంది అని అన్నారు. ఆర్ డి టి సంస్థ ప్రపంచవ్యాప్తంగా సేవా నిరతి కలిగిన వ్యక్తుల నుండి విరాళాలు సేకరించి కేంద్ర ప్రభుత్వం నుండి గాని రాష్ట్ర ప్రభుత్వం నుండి గాని నిధులను ఆశించకుండా దక్షిణ భారతదేశంలోనె అనేక రాష్ట్రాలలో ఒక విశిష్టమైన, సేవా నిరతిన కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఇటువంటి బృహత్తరమైన గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్డిటి సంస్థను ఈ సంవత్సరం నుండి కార్యకలాపాలు నిలిపివేస్తూ, సంస్థ యొక్క అకౌంట్స్ ని, సంస్థ రెన్యువల్స్ చేయకుండా కేంద్ర ప్రభుత్వ చర్యలు సహేతుకమైనవి కావు అన్నారు. ప్రభుత్వం పైన భారం లేకుండా ప్రభుత్వం నిర్వహించాల్సిన సేవా కార్యక్రమాలను చెంచు గిరిజనుల అభివృద్ధికి పాటు పడుతున్న కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం నిలిపివేయడం చెంచు గిరిజనులపై వారి యొక్క జీవనం పై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చెంచు గిరిజనులతో కలిసి మార్కాపురం మండల తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెంచు గిరిజనులు కుడుముల తిరుపతయ్య, కుడుముల వెంకటేష్ కుడుముల అంజయ్య ,మాండ్ల తిరుపతయ్య, మాండ్ల రాజయ్య, కుడుముల నాగమ్మ, కుడుముల తిరుపతమ్మ, కుడుముల బయమ్మ, కుడుముల మిర్యామి, మాండ్ల కాశమ్మ, తోట తిరుపతమ్మ, తోట నాటమ్మ తదితరులు అర్జీ అందజేసిన వారిలో ఉన్నారు.



## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

అగ్ని న్యూస్,గిద్దలూరు (జూన్ 9): ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జేపీ చెరువు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో కే కమల ప్రియదాక్షిని అత్యధిక మార్కులు సాధించి షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని కమల ప్రియదాక్షిని నీ అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు స్నేహితులు అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పి4 కార్యాచరణ ప్రణాళికపై దిశా నిర్దేశం



## – పాల్గొన్న ఎమ్మెల్యే కందుల, సబ్ కలెక్టర్ త్రివినాగ్

అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్9):ఇటీవల నిర్వహించిన పి4 సర్వేలో అత్యంత వెనుకబడిన కుటుంబాలను 2040 వ సంవత్సరం నాటికి ఏ రకంగా అభివృద్ధి పథంలో నడపాలో కార్యాచరణ ప్రణాళిక పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎమ్మెల్యేలు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గంలో పి4 సర్వేలో అత్యంత వెనుకబడిన 7696 కుటుంబాలు ఉన్నాయని, వారిని ఏ రకంగా అభివృద్ధి పదంలో నడపాలో కార్యచరణపై కసరత్తు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ సహాదిత్ వెంకట్ త్రివినాగ్, ఎమ్మార్వో చిరంజీవి, ఇన్చార్జి ఎంపీడీవో వై భాగ్యవతి, మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రైతన్నలకు అండగా పొదిలిలో జగనన్న పోరుబాట విజయవంతం చేయండి

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్9): రైతన్నకు అండగా పొదిలి టౌన్ నందు పొగాకు రైతులతో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించ లేక పోతున్న కూటమి ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఈ నెల 11వ తేదీన రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పొదిలి వస్తున్న సందర్భంగా మండలవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,రైతులు, బూత్ కన్వీనర్లు,జెసిఎస్ కన్వీనర్లు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు,సోషలమీడియా సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు.

# వివాహ మహోత్సవానికి హాజరైన వైసీపీ నాయకులు



అగ్ని న్యూస్,పెద్దారవీడు (జూన్ 9): మండలంలోని సుంకేసుల గ్రామంలో వైసీపీ నాయకులు గుడ్డెపోగు సుబ్బయ్య కుమారుడి వివాహమహోత్సవ కార్యక్రమానికి వైసీపీ నాయకులు ప్రకాశం జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వెన్నా శివ క్రిష్ణారెడ్డి,ప్రకాశం జిల్లా వైసీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, మండల పార్టీ వైస్ కన్వీనర్ తోకల ఆవులయ్య యాదవ్,మండల నాయకులు ఏరువా శేష సేనా రెడ్డి, యూత్ నాయకులు రాఘవరెడ్డి శివారెడ్డి, సహదేవుడు, నాగిరెడ్డి,మల్లారెడ్డి,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ ల మరమ్మత్తుల దృష్ట్యా మూడు రోజులు సాగర్ నీరు నిలిపివేత



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్9): దూపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి మంచినీటిని సరఫరా చేయు డి ఐ పైపులైను కు కొన్ని చోట్ల ఖాళీలు పూర్తి చేయు పనిని నిర్వహిస్తున్నందు న మార్కాపురం పట్టణము నందలి మంచినీటి ట్యాంకులకు మూడు రోజులపాటు 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు నీటి సరఫరా జరగదని కమిషనర్ డివిఎస్ నారాయణరావు తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలు మంచినీటిని పొదుపుగా వాడుకొని పురపాలక సంఘానికి సహకరించాలని ఆయన కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఆపరేషన్ సింధూర్ ర్యాలీలో పాల్గొన్న పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి




అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్9): మండలంలోని ఎడవల్లి గ్రామంలో మాజీ సైనికులునిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీలో పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి భారత్ మాతాకీ జై అని మాజీ సైనికులు నినాదాలు చేశారు.మాజీ సైనికుల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులకు నివాళులు అర్పిస్తున్నామనిపిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## పొదిలిలో రైతన్నలకు అండగా జగనన్న పోరుబాట విజయవంతం చేయండి



వైసీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి

అగ్నిన్యూస్,పెద్దారవీడు(జూన్9):రైతన్నకు అండగా పొదిలి టౌన్ నందు పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతు ఈ నెల 11వ తేదీన రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పొదిలి వస్తున్న సందర్భంగా యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,రైతులు, బూత్ కన్వీనర్లు,జెసిఎస్ కన్వీనర్లు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, సోషలమీడియా సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వైసిపి మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు.



# యోగా ద్వారా మానసిక, ఆరోగ్య లాభాలు




- ప్రతి ఒక్కరూ యోగా చేయడం అలవర్చుకోవాలి
- తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్9): పట్టణంలో యోగా వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ నందు మానవహారం ఏర్పాటు చేశారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... యోగా చేయడం ద్వారా మానసిక రుగ్మతలు తొలగుతాయని, ప్రజలంతా సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు యోగా చేయడం అలవరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణంరాజు, కొమ్మినేని పై చర్యలు తీసుకోవాలి మహిళా నాయకులు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్9): పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వి రవణమ్మ అధ్యక్షతన సాక్షి జర్నలిస్ట్ లు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాస్ అమరావతి మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సాక్షి దినపత్రికను తగులబెట్టారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో వారిపైకఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

V GROW DEVELOPERS
సిరి క్షేత్రం



గజం కేవలం 746/- రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి.. అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ

# పియస్ ప్రధానోపాధ్యాయులతో కళకళలాడుతున్న యర్రగొండపాలెం - యంఇఓలు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్9): ప్రస్తుతం జరుగుతున్న బదిలీలలో భాగంగా యర్రగొండపాలెం మండలంలోని సుమారు 25 మంది పదోన్నతుల ద్వారా వచ్చారనీ , వీరిలో 10 మంది స్వంత మండలం వారు కాగా , 15 మంది ఇతర మండలాలనుండి వచ్చారనీ తెలిపారు. ఇప్పటికే మంలంలో 7మంది పి యస్ ప్రధానోపాధ్యాయులుండగా వీరి రాకతో మండలంలోని పియస్ ప్రధానోపాధ్యాయుల సంఖ్య 32 కు చేరిందనీ 2ఖాళీలు మాత్రమే ఉన్నాయని యంఇఓ ఆంజనేయులు తెలిపారు. అందరినీ ఆదివారం రిలీవ్ చేసి సోమవారం జాయిన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. మండలం లోని వివిధ పాఠశాలలలో చేరిన ప్రధానోపాధ్యాయులకు పాఠశాల సిబ్బంది , తల్లిదండ్రుల కమిటీల సభ్యులు ఘనస్వాగతం పలికి పూలదండ , శాలువాతో సత్కరించటం జరిగింది.మండలంలో పదోన్నతుల ద్వారా పాఠశాలలో చేరిన ఉపాధ్యాయులకు యంఇఓలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ యం లు, ఉపాధ్యాయులు , సి ఆర్ యం టీ లు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కార్ అవార్డు అందుకున్న చెన్నారెడ్డిపల్లి విద్యార్థులు



అగ్నిన్యూస్,తర్లుపాడు(జూన్ 9): రాష్ట్ర ప్రభుత్వం 10 వ తరగతి, ఇంటర్ లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఇచ్చే ప్రతిభా పురస్కారాలను ఈ సంవత్సరం షైనింగ్ స్టార్స్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో విద్యార్థులకు సోమవారం ప్రధానం చేశారు.అందులో భాగంగా తర్లుపాడు మండలం చెన్నారెడ్డి ల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు జి. వి. లీల (585),కె. శశిప్రియ (577) ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చే అవార్డు అందుకున్నారు. ఈ సందర్భం గా విద్యార్థులకు ?20,000 నగదు బహుమతి, మెడల్, సర్టిఫికెట్ ప్రధానం చేశారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయులు ఒ.వి రవిశేఖర్ రెడ్డి, ఒ. నరసింహారావు, పి.కోటిమోహన్, జి. శోభారాణి, వి. వి. హెచ్ హేమలత, ఎ. శంకర్ రెడ్డి, బి. సుజాత, ఎస్. కిషోర్, డి. హేమలత, ఆర్.అచ్చయ్య, వీర బ్రహ్మాచారి అభినందించారు.

## ఎరిక్షన్ బాబు ఆదేశాలతో పారిశుధ్య కార్మికుల సమస్యకు ఊరట



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్9): మేజర్ పంచాయతీ పారిశుధ్య కార్మికుల వేతనాల సమస్యను తీర్చేందుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని ఎంపీడీఓ శ్రీనివాసరావు, కాంట్రాక్టర్ పేరం రమణారెడ్డిలతో కలిసి 54 మంది పారిశుధ్య కార్మికులకు ఒక నెల జీతం తక్షణ సాయంగా అందజేశారు. త్వరలోనే కార్మికులకు పూర్తి జీతం అందేలా చర్యలు తీసుకుంటామని ఎరిక్షన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జూన్ 12 న సంబరాలకు సిద్ధం కండి




కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం సందర్భంగా బైక్ ర్యాలీ

అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్9): ఎన్డీఏ కూటమి నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పడి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జూన్ 12 కు ఏడాది పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. .జూన్ 12 అనగా గురువారం ఉదయం 9 గంటలకు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో ఉన్న శ్రీ అల్లూరి పోలేరమ్మ తల్లి దేవస్థానం నుండి సప్తగిరి లాడ్జ్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడుననీ తెదేపా నాయకులు తెలిపారు.ఈ బైక్ ర్యాలీకి మార్కాపురం పట్టణ, మార్కాపురం మండల, తర్లుపాడు మండల, కొనకనమిట్ల మండలం, పొదిలి మండల, పొదిలి పట్టణాల నుండి ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు , ప్రజలు భారీగా తమ బైకులతో తరలివచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)